క్లుప్తంగా

మెహర్‌బాబా బోధనలు అనుసరణీయం



కత్తెరవీధి బాబామందిరం వద్ద అంజలి ఘటిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: సత్యం, ప్రేమ సందేశాన్ని అందించి ప్రజలను సన్మార్గంలో నడిపేందుకు బోధనలు చేసిన మహోన్నత వ్యక్తి అవతార్ మెహర్‌బాబా అని కేంద్రం నిర్వాహకుడు శ్రీకుమార్ అన్నారు. నగరంలోని కత్తెరవీధి అవతార్ మెహర్‌బాబా కేంద్రం వద్ద 54వ అమరతిథి మంగళవారం నిర్వహించారు. బాబా సమాధి వద్ద పలువురు బాబా ప్రేమికులు హృదయాంజలి సమర్పించారు. అనంతరం నామ సంకీర్తన, భజనలు చేశారు. కార్యక్రమంలో ఎ.లలితకుమారి, బరాటం నాగభూషణరావు తదితరులు పాల్గొన్నారు. పాత శ్రీకాకుళంలోని మెహెర్‌బాబా మందిరంలోనూ అమరతిథి సందర్భంగా నిర్వాహకులు ఉమామహేశ్వరరావు, ఎస్.ఈశ్వరరావులు ప్రత్యేక ప్రార్థనలు, గీతాలాపన చేశారు.

రక్తదానం అభినందనీయం



రక్తదాతకు ధ్రువీకరణ పత్రం అందిస్తున్న జగన్మోహనరావు

శ్రీకాకుళం కల్చరల్: స్థానిక రెడ్‌క్రాస్ రక్తనిధి కేంద్రంలో గొలివి అప్పారావునాయుడు ద్వితీయ వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు మాట్లాడుతూ సమాజంలో విశిష్ట సేవలు అందించిన వ్యక్తి జ్ఞాపకార్థం రక్తదానం నిర్వహించడం గొప్ప విషయమన్నారు. అప్పారావు కుమారుడు జి.ఎల్.ఎల్.నరసనాయుడు మాట్లాడుతూ తన తండ్రి కోటబొమ్మాళి మండలం రేగులపాడు సర్పంచిగా విశిష్ట సేవలు అందించారని, వంశధార కాలువ నిర్మాణంలో కాంట్రాక్టర్‌గా, గ్రామసచివాలయ నిర్మాణానికి స్థలం ఉచితంగా ఇచ్చారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎస్.వంశీ, జి.మణికంఠ, పి.వాసు. టి.లక్ష్మీనారాయణ, ఎస్.రాజేష్, సిహెచ్.నవీన్, ఎస్.అప్పలస్వామి, కె.ప్రసాద్, బి.రాజేష్, డాక్టర్ బి.చిన్నారావు పాల్గొన్నారు.

గురుస్వామికి ఆత్మీయ సత్కారం



సంతోష్ గురుస్వామిని సత్కరిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: గురుస్వాములకు ఆదర్శంగా సంతోష్ గురుస్వామి నిలుస్తారని బాల త్రిపుర కాలభైరవ పీఠం దేవాలయం ఉపాసకులు గణేష్ గురూజీ అన్నారు. నగరంలో మంగళవారం ట్రాఫిక్‌జామ్ శ్రీను ఆధ్వర్యంలో సంతోష్ గురుస్వామికి ఆత్మీయ సత్కారం జరిగింది. కార్యక్రమంలో వీహెచ్‌పీ జిల్లా కార్యదర్శి శ్రీరంగం మధుసూదనరావు, గుంటముక్కల పాపారావు, రంగాబట్ల శ్రీను, గౌతు సింహాచలం ఊణ్ణ సర్వేశ్వరరావు, పొన్నాడ రుషి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి అభినందన



భవానీని అభినందిస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

లావేరు: విద్యార్థులు క్రీడల్లో రాణించాలని బెజ్జిపురం హైస్కూల్ హెచ్‌ఎం ఎం.వాసుదేవరావు అన్నారు. విజయనగరం జిల్లా నెల్లిమర్ల మండలం అలుగోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి అండర్-17 కబడ్డీ పోటీల్లో శ్రీకాకుళం బాలికల జట్టు ప్రథమ స్థానం సాధించిందన్నారు. ఈ జట్టులో బెజ్జిపురం హైస్కూల్‌లో పదో తరగతి చదువుతున్న దన్నాన భవానీ ఉత్తమ ప్రతిభ చూపిందన్నారు. మంగళవారం పాఠశాల వద్ద భవానీని హెచ్‌ఎం, ఉపాధ్యాయులు అభినందించారు. పీడీ ఎం.నీలాద్రిరావు, సీఆర్పీ జి.సూర్యనారాయణ పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులు కీలకం

ఎచ్చెర్ల క్యాంపస్: ప్రకృతి వ్యవసాయంలో యాజమాన్య పద్ధతులు కీలకమని మాస్టర్ ట్రైనర్ లక్ష్మున్నాయుడు అన్నారు. జరజాం పంచాయతీ గొలివివానిపేటలో మంగళవారం పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుతం రబీలో సాగు చేస్తున్న వరి, అపరాలు, ఆరు తడి పంటల సాగులో మెలకువలు పాటించాలన్నారు. రసాయన ఎరువులు, పురుగుల మందులకు ప్రత్యామ్నాయంగా ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో ఘన, ద్రవ జీవామృతం, కషాయాలు వినియోగించాలని సూచించారు. రైతులు ప్రకృతి వ్యవసాయ సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. రైతు గొలివి రామకృష్ణ పాల్గొన్నారు.

విజయగణపతికి అభిషేకం



శ్రీకాకుళం నగరంలోని పాలకొండ రోడ్డులో విజయగణపతికి మంగళవారం అర్చకులు పెంట శ్రీధర్‌శర్మ, సూర్యనగేష్‌శర్మల ఆధ్వర్యంలో క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామి వారిని అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు.

- శ్రీకాకుళం కల్చరల్

ముగిసిన రాజశ్యామల ఉత్సవాలు



బలగ నాగావళి తీరంలోని బాలాత్రిపుర కాలభైరవ పీఠం దేవాలయంలో తొమ్మిది రోజులుగా నిర్వహిస్తున్న రాజశ్యామలాదేవి నవరాత్రి ఉత్సవాలు మంగళవారంతో ముగిశాయి. పీఠం నిర్వాహకులు గణేష్ గురూజీ ఆధ్వర్యంలో పూర్ణాహుతి నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

- శ్రీకాకుళం కల్చరల్

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్
- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి అపూర్వ ఆదరణ



కొత్తకుంకాంలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

లావేరు: అర్హులందరికీ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న సీఎం జగన్‌మోహనరెడ్డిని, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ప్రజలు మళ్లీ ఆదరించాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. మండలంలోని పైడయ్యవలస, కొత్తకుంకాం, ఇజ్జుపేట, లక్ష్మీనారాయణపురం, కొండకుంకాం గ్రామాల్లో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా, లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రతీ ఇంటా ప్రజలు అనందంగా ఉండాలన్న ఉద్దేశంతో సీఎం జగన్మోహనరెడ్డి నవరత్నాల పేరుతో సంక్షేమ పథకాలు అందజేస్తున్నారన్నారు. సీఎం జగన్‌కు ప్రజలు అండగా నిలవాలని కోరారు. ఎంపీడీఓ కె.సురేష్‌కుమార్, జెడ్పీటీసీ మీసాల సీతన్నాయుడు, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు రొక్కం బాలకృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు భూరాడ చిన్నారావు, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు షేక్‌చాన్‌బాషా, భూత్ కమిటీ మండల కన్వీనర్ మీసాల శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ మండల కమిటీ అధ్యక్షుడు దన్నాన రాజినాయుడు, వైస్ ఎంపీపీ లుకలాపు శ్రీనివాసరావు, ఏఎంసీ మాజీ డైరెక్టర్ లుకలాపు అప్పలనాయుడు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు గొర్లె అప్పలనాయుడు, కొత్తకుంకాం ఎంపీటీసీ దొందపాటి శివకుమార్, పైడయ్యవలస, కొత్తకుంకాం, ఇజ్జుపేట, ఎల్ఎస్‌పురం, కొండకుంకాం గ్రామాల వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ పాలనలోనే గుమడాం అభివృద్ధి



మాట్లాడుతున్న సర్పంచ్, ఉప సర్పంచ్

లావేరు: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గుమడాం గ్రామంలో అభివృద్ధి పనులు, కార్యక్రమాలు చేయడం జరిగిందని, జనసేన పార్టీ నాయకులు తప్పుడు ప్రచారాలు చేయడం మానుకోవాలని సర్పంచ్ గందవరపు పైడయ్య, ఉప సర్పంచ్ దురగాసి ధర్మారావు అన్నారు. పంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం విలేకర్లతో మాట్లాడారు. గ్రామంలోని కాలనీలో రోడ్లు, కాలువలు నిర్మించడం లేదని, అర్హులకు ఇళ్లు మంజూరు చేయలేదని, మంచినీటి సమస్య ఉన్నా పట్టించుకోవడం లేదని ప్రభుత్వంపై జనసేన నాయకులు తప్పుడు ప్రచారం చేయడం మంచి పద్ధతి కాదన్నారు. మంచినీటి రక్షిత పథకం ఉన్నా మళ్లీ ఇటీవల జెడ్పీటీసీ నిధులతో కాలనీలో మంచినీటి బోరును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎస్సీ కాలనీతోపాటు గ్రామంలోని అర్హులందరికీ ఇళ్లు, పింఛన్‌లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేశామన్నారు. గ్రామంలో వైఎస్సార్‌సీపీ పాలనలో చేసిన అభివృద్ధి ఏమిటో చూపిస్తామని, జనసేన నాయకులు బహిరంగ చర్చకు రావాలన్నారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు ముప్పిడి శ్రీరాములు, నాగం కనకరాజు పాల్గొన్నారు.

గ్రంథాలయ అధికారికి పురస్కారం



పురస్కారం అందుకుంటున్నచంద్రశేఖరరావు

ఎచ్చెర్ల: మండలంలోని ధర్మవరం శాఖాగ్రంథాలయం అధికారి మలిపెద్ది చంద్రశేఖరరావు చేస్తున్న సామాజిక సేవలకు గుర్తింపుగా స్పందన ఇదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ప్రతినిధులు పురస్కారాన్ని అందజేశారు. హైదరాబాద్ గచ్చిబౌలీలోని బ్రహ్మకుమారి శాంతి సరోవర్ వేదికగా ఇటీవల ఫౌండేషన్ మూడో వార్షికోత్సవం నిర్వహించారు. ఈ వేడుకలో భాగంగా చంద్రశేఖరరావుకు జ్ఞాపికను అందజేసి సత్కరించారు.

సాయికృష్ణవేణి సేవలు ప్రశంసనీయం



ఏఓ కృష్ణవేణిని సత్కరిస్తున్న ఆర్డీఓ, సిబ్బంది

శ్రీకాకుళం పాతబస్టాండ్: పరిపాలనాధికారి(ఏఓ) ఎం.సాయికృష్ణవేణి సేవలు ప్రశంసనీయమని ఆర్డీఓ బి.శాంతి అన్నారు. ఆర్డీఓ కార్యాలయంలో పరిపాలన అధికారిగా సేవలు అందించి స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన సాయికృష్ణవేణిని మంగళవారం ఘనంగా సత్కరించారు. 38 ఏళ్లుగా రెవెన్యూ శాఖకు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో తహసీల్దార్లు, రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

బోరవానిపేటలో అన్నదానం



అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

గార: శాలిహుండం యాత్రకు దూరప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం బోరవానిపేట కాలనీలో మంగళవారం అన్నదానం నిర్వహించారు. శ్రీరామమందిరం ఆలయ కమిటీ సభ్యులు, యువత పాల్గొన్నారు.

'కలమట వేధింపులు సరికాదు'

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): పాతపట్నం నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి కలమట వెంకటరమణ వేధింపులు సరికాదని పదవి నుంచి తొలగింపునకు గురైన ఎల్.ఎన్.పేట మండల శాఖ తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షుడు, యంబరాం సర్పంచ్ వెలమల గోవిందరావు అన్నారు. శ్రీకాకుళంలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పార్టీ మారినప్పుడు తన వెంట వెళ్లలేదన్న అక్కసుతోనే తమపై పార్టీ వ్యతిరేకులమని ముద్రవేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

మహాలక్ష్మి తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే



రణస్థలం మండలంలోని కమ్మసిగడాంలో మహాలక్ష్మి తల్లిని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ తదితరులు మంగళవారం దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. - రణస్థలం

వైభవంగా నరసింహస్వామి తిరువీధి



తిరువీధి నిర్వహిస్తున్న దృశ్యం

గార: శాలిహుండం కొండ దిగువన ఉన్న నరసింహస్వామి ఆలయ ఉత్సవమూర్తులకు మంగళవారం తిరువీధి ఉత్సవం నిర్వహించారు. ముందుగా నరసింహ స్వామిమూర్తులను పల్లకిలో ఊరేగించారు. ఆలయ అనువంశిక ధర్మకర్త సుగ్గు మధురెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు స్వామిని దర్శించుకుని హారతులు పట్టారు. బుధవారం చక్రతీర్థ స్నానం, కొండపైన దర్శనాలు ఉండటంతో సీఐ ఎల్.సన్యాసినాయుడు ఆధ్వర్యంలో 300 మంది పోలీసులతో బందోబస్తు చేపడుతున్నారు.

క్రీడోత్సవం



జట్టు సభ్యులను పరిచయం చేసుకుంటున్న శాసన సభాపతి తమ్మినేని సీతారాం



టాస్ వేస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల మైదానం వేదికగా సాక్షి మీడియా గ్రూప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాక్షి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ జిల్లాస్థాయి పోటీలు మంగళవారం అట్టహాసంగా ఆరంభమయ్యాయి. రాష్ట్ర శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం ముఖ్య అతిథిగా హాజరై పోటీలు ప్రారంభించి కాసేపు బ్యాటింగ్ చేసి అలరించారు.

- శ్రీకాకుళం న్యూకాలనీ

ప్రతిభకు ప్రశంసలు







డీఐజీ, కలెక్టర్, ఎస్పీ సమక్షంలో ప్రశంసాపత్రం అందుకుంటున్న సీఐలు లెంక సన్యాసినాయుడు, వినోద్‌బాబు, శ్రీనివాసరావు

శ్రీకాకుళం క్రైమ్: విధి నిర్వహణలో భాగంగా వివిధ విభాగాల్లో ప్రతిభ కనబర్చిన పోలీసులకు విశాఖ రేంజి డీఐజీ హరికృష్ణ, కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్, ఎస్పీ జి.ఆర్.రాధిక సమక్షంలో మంగళవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు. నేర నియంత్రణలో భాగంగా కేసుల నమోదు, దర్యాప్తు, సమాచార సేకరణ, చార్జిషీటు దాఖలు, పరిష్కారం, మిస్సింగ్ కేసుల ఛేదన, రోడ్డు ప్రమాదాల నివారణ వంటి పలు అంశాల్లో రాణించిన సీఐలు సన్యాసినాయుడు, వినోద్‌బాబు, శ్రీనివాసరావు, ఎస్ఐలు గణేష్, రాజేష్, విజయ్‌కుమార్, మధుసూదనరావు, అమర్ ఆలీ, బాలరాజు, కామేశ్వరరావు, మహిళా పోలీసులు హెచ్.హరిణి, టి.హారతి, లక్ష్మిలు ప్రశంసాపత్రాలు అందుకున్నవారిలో ఉన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ టి.పి.విఠలేశ్వరరావు, డీఎస్పీలు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే అభివృద్ధి సాధ్యం



మాట్లాడుతున్న వెంకటరమణ

జి.సిగడాం: సీఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే అభివృద్ధి సాధ్యమని, గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేద ప్రజలను గుర్తించి వారికి అన్ని విధాలుగా అదుకుంటున్నామని మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. సచివాలయ వ్యవస్థతో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు.

నేడు జాడ గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం

ఈ నెల 1వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు జాడ గ్రామ సచివాలయంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ నిర్వహిస్తారన్నారు. కార్యకర్తలు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అన్నిశాఖల అధికారులు పూర్తి వివరాలతో హాజరుకావాలని కోరారు.

పాలఖండ్యాంలో గృహ సారథులకు శిక్షణ

పాలఖండ్యాం కూడలి వద్ద బుధవారం ఉదయం 9.30 గంటలకు గృహసారథులకు, సచివాలయ కన్వీనర్లకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని దోల వెంకటరమణ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్, ఎంపీపీ మీసాల సత్యవతి, జెడ్పీటీసీ కాయల రమణ, మండల ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, వైఎస్సార్ సీపీ నాయకుడు బూరాడ వెంకటరమణ హాజరవుతారని వెల్లడించారు.

మృదంగ విద్వాంసుడు సతీష్‌కుమార్‌కు సత్కారం



సతీష్‌కుమార్‌ను సత్కరిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: మైసూర్‌కు చెందిన కేంద్ర జాతీయ సంగీత నాటక అకాడమీ పురస్కార గ్రహీత పత్రి సతీష్‌కుమార్‌కు కచ్చపి కళాక్షేత్రం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. నగరంలోని బాపూజీ కళామందిర్‌లో మూడు రోజులుగా జరుగుతున్న త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు, దశమ వార్షికోత్సవాలు మంగళవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా సతీష్ కుమార్‌కు స్వర్ణ కంకణం అందజేసి 'మృదంగ సూరి' బిరుదుతో సన్మానం చేశారు. అనంతరం గాత్ర సంగీత విభావరి వీనుల విందుగా సాగింది. కార్యక్రమంలో అరసవల్లి ఆదిత్యాలయ ప్రధానార్చకులు ఇప్పిలి శంకరశర్మ, బండారు చిట్టిబాబు, కళాక్షేత్రం గౌరవ అధ్యక్షుడు బంకుపల్లి శ్రీరామచంద్రమూర్తి, పేడాడ వెంకట ప్రతాప్‌కుమార్, అధ్యక్షులు బంకుపల్లి దుర్గా శ్రీనివాసశర్మ, కరి యామిని కృష్ణ, మావుడూరి సత్యనారాయణశర్మ, సుసరాపు లక్ష్మీగణపతి శర్మ, మావుడూరి సూర్యప్రసాదశర్మ తదితరులు పాల్గొన్నారు

సంక్షిప్తంగా...

ఫుట్‌బాల్ క్రీడాకారులకు అభినందనలు



ఫుట్‌బాల్ క్రీడాకారులను అభినందిస్తున్న ముని శ్రీనివాస్

శ్రీకాకుళం న్యూకాలనీ: రాష్ట్రస్థాయి స్కూల్‌గేమ్స్ అండర్-14, అండర్- 17 ఫుట్‌బాల్ పోటీల్లో శ్రీకాకుళం బాలురు జట్టు మూడో స్థానంలో నిలిచింది. వీరిలో నగరానికి చెందిన క్రీడాకారులను మంగళవారం జిల్లా ఫుట్‌బాల్ అసో సియేషన్ ప్రధాన కార్యదర్శి ముని శ్రీనివాసరావు తన కార్యాలయంలో అభినందించారు. టీపీఎంహెచ్ స్కూల్‌కు చెందిన ఎల్.పవన్‌సాయి జాతీయ పోటీలకు ఎంపిక కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. స్కూల్ హెచ్‌ఎం ఎం.చంద్రశేఖర్, పీడీ ఎం.సాంబమూర్తి, జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు బెహరా తిరుమలరావు అభినందించారు.

ప్రభుత్వ భూమి ఆక్రమణపై కలెక్టర్‌కు ఫిర్యాదు

శ్రీకాకుళం పాతబస్టాండ్: శ్రీకాకుళం మండలం పాత్రునివలస పంచాయతీ పరిధిలో సిద్ధిపేట సర్వే నెంబర్ 164-3లో పూరా 5.22 సెంట్లు ఉండగా అందులో సుమారు 0.60 సెంట్ల భూమిని రిటైర్డ్ రైల్వే ఉద్యోగి ఆక్రమించుకున్నారని అదే ప్రాంతానికి చెందిన కీర్తి శ్రీనివాసరావు ఆరోపించారు. ఈ మేరకు పూర్తి దర్యాప్తు చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని మంగళవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.

ప్రణాళికతోనే విజయాలు



జిల్లా రిజిస్ట్రార్ మన్మధరావును సన్మానిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం రూరల్: ప్రణాళికబద్ధమైన విద్యతోనే విజయాలు సిద్ధిస్తాయని జిల్లా రిజిస్ట్రార్ కిల్లి మన్మధరావు అన్నారు. మంగళవారం గాయత్రీ కళాశాలలో పీజీ రసాయన శాస్త్ర విద్యార్థులు నిర్వహించిన స్వాగతం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ డీఎస్పీ భార్గవనాయుడు, గురజాడ విద్యాసంస్థల అధినేత జి.వి.స్వామినాయుడు, డైరెక్టర్, సంయుక్త కరస్పాండెంట్ రంగారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ పులఖండం శ్రీనివాసరావు పాల్గొన్నారు.